పీపీఐల వాడకంలో నియమాలు మరియు నిబంధనలు (భౌతికంగా మరియు కంప్యూటర్ రూపంలో ఇట్జ్ క్యాష్ కార్డ్ లిమిటెడ్ జారీ చేసిన సెమీ క్లోజ్డ్ ఇన్‌స్ట్రుమెంట్స్ అన్ని రకాలు పీపీఐలో భాగంగా ఉన్నాయి.)

1. ఈ ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ (పీపీఐ)ని 2007, పేమెంట్ అండ్ సెటిల్మెంట్ సిస్టం చట్టం మరియు, భారతదేశంలో 2009 (ఆర్‌బీఐ మార్గదర్శకాలు) ఇష్యూయెన్స్ అండ్ ఆపరేషన్ ఆఫ్ ప్రీ-పెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్ (రిజర్వ్ బ్యాంక్)ఆదేశాల క్రింద చేసిన నిబంధనలు, మరియు విలువ, తిరిగి చెల్లింపు, వాడకం మొదలైన వాటికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఎప్పటికప్పుడు జారీ చేసిన ఆదేశాలు/సూచనలకు లోబడి ఉంటుంది మరియు ఇట్జ్ క్యాష్ కార్డ్ లిమిటెడ్ (ఇట్జ్ క్యాష్) అలాంటి పరిస్థితుల్లో పీపీఐ గల వ్యక్తిని ఏ రకంగాను బాధ్యుడ్ని చేయదు.
2. 18 సంవత్సరాలకు పైబడిన వారు మాత్రమే పీపీఐని ఉపయోగించాలి.
3. యుటిలిటి బిల్లులు మరియు ప్రధాన సేవలు చెల్లించటానికి పీపీఐని ఉపయోగించవచ్చు. యుటిలిటీ కాని లేదా ప్రధాన సేవలు కాని వాటి విషయంలో అయితే, ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు నిర్దేశించిన కేవైసీ ఆవశ్యకతలకు అనుగుణంగా పీపీఐని ఉపయోగించాలి. యుటిలిటి బిల్లులు మరియు ప్రధాన సేవలకు చెల్లింపు చేయటానికి ఒక ప్రీపెయిడ్ కార్డ్ గరిష్ట విలువ రూ.20,000 మరియు అదనపు సేవల కోసం అయితే, కావల్సిన కేవైసీ డాక్యుమెంట్లని సమర్పించిన తర్వాత గరిష్ట విలువ రూ.1,00,000 .
4. వ్యాపార లక్ష్యాల కోసం ఇట్జ్ క్యాష్ మీ కేవైసీని ఉపయోగించవచ్చు. మీరు ఈ క్రింది వాటికి మీ ఆమోదాన్ని ఇచ్చారు (1) ఈ న్యూస్‌లెటర్స్ మరియు ఆఫర్లు మొదలైనవి ఉండే ఇతర సమాచారాన్ని అందుకోవటానికి మరియు (2)మీకు ఆఫర్లు మరియు /లేదా సమాచారం కేటాయించే లక్ష్యానికి తనతో సంబంధమున్న స్పాన్సర్/లు మరియు/లేదా కంపెనీలకి ఇట్జ్ క్యాష్ మీ సమాచారాన్ని కేటాయించటానికి.
5. వెబ్‌సైట్ పై వ్యాపారి చెప్పిన ఉత్పత్తులు/సేవల కోసం నిర్దేశించిన వ్యాపారులతో అన్ని లావాదేవీలు చేయటానికి మీరు పీపీఐని ఉపయోగించటానికి అంగీకరించారు మరియు ఏదైనా చట్టవిరుద్ధమైన లక్ష్యం/కార్యకలాపాల కోసం ఉపయోగించరాదని అంగీకరించారు. పీపీఐని ఉపయోగించి ఏదైనా అనధికార/నేరపూరితమైన/తీవ్రవాద కార్యకలాపాలు/హవాలా పనుల్లో మీరు కొంచెంగా కానీ లేదా భాగంగా కానీ ఉండరు.
6. పీపీఐ దుర్వినియోగం లేదా ఏదైనా మోసానికి సంబంధించిన ఇట్జ్ క్యాష్ ఎటువంటి బాధ్యతవహించదు. పీపీఐని ఆ విధంగా దుర్వినియోగం చేసినందుకు లేదా మోసపూరితంగా ఉపయోగించినందువల్ల తలెత్తే ఏవైనా అన్ని ఖర్చులు, పన్నులు, ఛార్జీలు క్లైంలు లేదా బాధ్యతలకు మీరు వ్యక్తిగతంగా బాధ్యతవహిస్తారని మీరు అంగీకరించారు.
7. ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు పంపిణీ చేసే తీవ్రవాదులు/వారి సంస్థలు (ఆల్ ఖైదా లేదా తాలిబాన్)వంటి ఏకీకృత జాబితాలో మీ పేరు ఏ సమయంలో కూడా కనిపించదని మీరు ఇక్కడ ప్రకటించారు.
8. పీపీఐని ఉపయోగిస్తూ కొనుగోలు చేసిన/పొందిన ఏవైనా సేవలు లేదా సరుకులు /వాణిజ్య వస్తువులు/ఉత్పత్తుల్లో ఏదైనా లోపానికి ఇట్జ్ క్యాష్ ఏ రకంగాను బాధ్యతవహించదు. పీపీఐని ఉపయోగిస్తూ వ్యాపారి వెబ్‌సైట్ పై కొనుగోలు చేసిన/పొందిన సరుకులు/వాణిజ్య వస్తువులు/ఉత్పత్తికి సంబంధించిన ఏదైనా క్లైం లేదా వివాదాన్ని ఆ సంబంధిత వ్యాపారితోనే పరిష్కరించుకోవాలి. అటువంటి పరిస్థితుల్లో ఇట్జ్‌క్యాష్ పీపీఐ ఉన్న వ్యక్తికి ఎటువంటి బాధ్యతవహించదు.
9. నిర్దేశించిన వ్యాపారులపై పీపీఐని ఉపయోగించినందుకు గాను ఇట్జ్ క్యాష్ మీ నుంచి పేమెంట్ గేట్‌వే సర్వీస్ ఫీజుని మీ నుంచి వసూలు చేయవచ్చు. లావాదేవీ చేసే సమయంలో పేమెంట్ గేట్‌వే పేజీపై లేదా ఎప్పటికప్పుడు వర్తించే విధంగా వెబ్‌సైట్ పై జాబితాలో ఉన్న విధంగా అటువంటి ఫీజు కనిపిస్తుంది.
10. ఏవైనా ఆర్‌బీఐ ఆదేశాల ప్రకారం ఉంటే మినహా, పీపీఐపై క్యాష్ విత్‌డ్రాల్ లేదా రిడంప్షన్ అనుమతించబడదు.

11. ఏక్టివేషన్ తేదీ నుంచి లేదా మొదటిసారి ఉపయోగించిన తేదీ నుంచి, ఏది తర్వాత అయితే దాని ప్రకారం పీపీఐ 4 సంవత్సరాలు చెల్లుతుంది. తేదీ ముగిసిన తర్వాత పీపీఐలో ఉపయోగించకుండా మిగిలిపోయిన బ్యాలెన్స్ ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం స్వాధీనం చేసుకోబడుతుంది.
12. ఈ పీపీఐలో ఉన్న ఆస్థి ఇట్జ్ క్యాష్‌కి చెందుతుంది. గుర్తించినట్లైతే దయచేసి ఈ చిరునామాకి అందచేయండి: ఇట్జ్ క్యాష్ కార్డ్ లిమిటెడ్, పైన 14వ అంతస్థు, ట్విన్ టవర్, కమల సిటి, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబయి-400013.
13. ఒకవేళ పీపీఐని పోగొట్టుకుంటే లేదా ఉంచిన చోట లేకపోతే, మీరు వెంటనే ఇట్జ్ క్యాష్‌కి లిఖితపూర్వకంగా (లేఖ/ఈమెయిల్) ద్వారా తెలియచేయాలి. అప్పుడు పీపీఐ బ్లాక్ చేయబడుతుంది మరియు అప్పుడు పీపీఐ బ్లాక్ చేయబడుతుంది మరియు  ఇట్జ్ క్యాష్ ఎప్పటికప్పుడు నిర్దేశించిన విధంగా నామమాత్రపు ఛార్జీతో తక్కిన బ్యాలెన్స్‌తో నిర్దేశించిన ప్రక్రియ ప్రకారం ఇట్జ్ క్యాష్ కొత్త పీపీఐని జారీ చేయవచ్చు.
14. పీపీఐ డూప్లికేట్ సృష్టించటానికి ప్రయత్నిస్తే పీపీఐ రద్దు చేయబడుతుంది.
15. విదేశీ కరెన్సీలో లావాదేవీల కోసం పీపీఐని ఉపయోగించరాదు. భారతీయ చట్టాలు ఆదేశించే వ్యాపారులతో మాత్రమే ఆన్‌లైన్/మొబైల్ /ఐవీఆర్ఎస్ లావాదేవీలకు మాత్రమే పీపీఐ ఉపయోగించబడాలి.
16. పీపీఐని ఒకసారి ఏదైనా లావాదేవీ కోసం ఉపయోగిస్తే తిరిగి వెనక్కి తీసుకోలేరు.
17. పీపీఐ బదిలీ చేయబడదు.
18. నిర్దేశించిన వ్యాపారుల వెబ్‌సైట్ పై/మొబైల్ అప్లికేషన్స్ /ఐవీఆర్ఎస్‌లపై పీపీఐని ఉపయోగించటానికి ఏదైనా కారణంతో తిరస్కరించే హక్కు ఇట్జ్ క్యాష్‌కి ఉంది.
19. పీపీఐని జారీ చేయటానికి కేటాయించిన మీ పేరు, ఉత్తరప్రత్యుత్తరాల చిరునామా, ఈ-మెయిల్ అడ్రెస్ లేదా కావల్సిన ఇతర డేటాలో మార్పులు కలిగితే వెంటనే ఇట్జ్ క్యాష్‌కి తెలియచేయాలి మరియు ఇట్జ్ క్యాష్ కోరిన విధంగా అటువంటి మార్పులకి సంబంధించిన కేవైసీ డాక్యుమెంట్లని సమర్పించాలి.
20. ఏదైనా వివాదాన్ని పరిష్కరించటానికి, ఇట్జ్ క్యాష్ కస్టమర్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ పాలసీని రూపొందించింది. ఈ పీపీఐ వాడకానికి సంబంధించిన లావాదావీల వల్ల తలెత్తే అన్ని వివాదాలు వెబ్‌సైట్‌లో లభించే ఈ పాలసీకి లోబడి ఉండాలి. ఏవైనా తదుపరి లిటిగేషన్స్ ముంబయి ప్రత్యేక న్యాయస్థానాల పరిధిలో పరిష్కరించబడతాయి.
21. పీపీఐని ఉపయోగించి చేసే అన్ని లావాదేవీలు భారతదేశపు చట్టాలకు అనుగుణంగా ఉంటాయి.
22. కస్టమర్‌కి ముందుగా తెలియపర్చకుండా/నోటీసు ఇవ్వకుండా ఈ నియమనిబంధనల్ని ఇట్జ్ క్యాష్ మార్చవచ్చు, సవరించవచ్చు, తీసివేయవచ్చు, కొత్తవాటిని చేర్చే హక్కు కలిగి ఉంది.